# రైతు డిస్కామ్ (TGRPDCL)

లైసెన్సుదారుడి దరఖాస్తుపై

శ్రీ హరీష్ రావు, ఎం.ఎల్.ఏ., 33-సిద్దిపేట అసెంబ్లీ నియోజక వర్గం & డిప్యూటీ ఫ్లోర్ లీడర్ , BRSLP

గారు చేసిన అభ్యంతరాలు / సూచనలకు సమాధానాలు

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| శ్రీ హరీష్ రావు, ఎం.ఎల్.ఏ., 33-సిద్ధిపేట అసెంబ్లీ నియోజక వర్గం & డిప్యూటీ ఫ్లోర్ లీడర్ , BRSLP వారికి సమాధానం: | | |
| 1. | మూడో డిస్కం లైసెన్స్ మంజూరుకు సంబంధించి గౌరవ కమిషన్ పై ఒత్తిళ్లు తీసుకొస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కమిషన్ బహిరంగ విచారణ పూర్తి కాకముందే జూన్ 2 నుంచి రైతు డిస్కం ప్రారంభమవుతుందని ప్రభుత్వం ప్రకటించడం, విచారణ పూర్తికాకముందే తీర్పు చెప్పినట్లుగా కనిపిస్తోంది. కావున కమిషన్ ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంశంగా పరిగణించాలి. | రైతు డిస్కమ్ ఏర్పాటు కొరకు ప్రభుత్వం G.O.Ms.No.44, తేదీ: 17.12.2025 ను జారీ చేసినది. దానికి అనుగుణంగా సంస్థకు సంబంధించిన అధికారిక ప్రక్రియలు పూర్తి చేయబడినవి. సంస్థ యొక్క పూర్తి కార్యకలాపాలను ప్రారంభించుటకు, లైసెన్స్ పిటిషన్ గౌరవనీయమైన TGERC సమక్షంలో దాఖలు చేయబడినది. |
| 2. | రైతుల కోసం రైతు డిస్కం కావాలి అని ఆలోచన రైతులు అడగలేదు, రైతు సంఘాలు అడగలేదు, ప్రజాప్రతినిధులు అడగలేదు, క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక లేదు, విద్యుత్ సంస్థల నుండి ప్రతిపాదన లేదు. మరి ఆర్థిక పరమైన అంశాలు జి.ఓ.44లో పేర్కొంటూ మూడో డిస్కం ఏర్పాటు చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. | విద్యుత్ చట్టం, 2003 లోని సెక్షన్ 131 నిబంధనల ప్రకారం, ఆస్తులు, ఆస్తులపై హక్కులు, హక్కులు మరియు బాధ్యతలను బదిలీ గ్రహీత సంస్థకు అప్పగించుటకు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ పథకాన్ని రూపొందించుటకు అధికారం కలదు. |

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| 3. | జి.ఓ. నం.44 పారా2 లో యావరేజ్ బిల్డింగ్ రేటు మరియు యావరేజ్ కాస్ట్ ఆఫ్ సర్వీస్ లో వ్యత్యాసం ఉంది, దీని వల్ల డిస్కంలు ఆర్థికంగా కుంగిపోతున్నాయి అని చెప్పారు. అంటే థర్డ్ డిస్కం ఏర్పాటు చేయడం ఆర్థిక పరమైన విషయాల గురించి ఆలోచించి చేస్తున్నారు తప్ప రైతుల సంక్షేమం గురించి మాత్రం కాదని అర్థం అవుతుంది. | రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా కేంద్రీకృత నిర్వహణ మరియు ప్రత్యేక ఎనర్జీ ఆడిట్ నిర్వహణతో ఈ సంస్థ ఏర్పాటు చేయబడినది.<br>రైతు కేంద్రిత చర్యల ద్వారా భద్రత, విద్యుత్ సరఫరా నాణ్యత మరియు ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు మెరుగుపడతాయని తెలియజేస్తున్నాము .<br>వ్యవసాయ మరియు అనుబంధ వినియోగదారుల వర్గాల కొరకు ప్రత్యేక డిస్కమ్‌ను ఏర్పాటు చేయుటలో ప్రధాన ఉద్దేశ్యం సేవలు మరియు విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచుట. ఇందు కొరకు TGRPDCL అవసరమైన చర్యలను తీసుకుంటున్నది. |
| 4. | జి.ఓ. నం.44 పారా 4లో To improve the electricity supply position of the state, the government decided to set up a Third Discom in the state అని చెప్పారు. అంటే ప్రస్తుత విద్యుత్ సరఫరా సరిగా లేదు అని ఒప్పుకుంటున్నారా ? | ప్రస్తుతం ఉన్న డిస్కమ్‌లు వివిధ రకాల వినియోగదారులకు బాధ్యతాయుత సేవలందిస్తున్నాయి. రైతు డిస్కామ్ వ్యవసాయ వినియోగదారుల కొరకు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినది. |
| 5. | 1990లలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన | గౌరవనీయమైన TGERC హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో |

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| | విద్యుత్తు సంస్కరణల తర్వాత మూడో డిస్కం ఏర్పాటు వంటి నిర్ణయం చాలా కీలకమైనది. అప్పట్లో జరిగిన ప్రజా చర్చలతో పోలిస్తే ఇప్పుడు కనీస స్థాయిలో కూడా ప్రజాభిప్రాయం సేకరించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అంతేకాకుండా, ఇటువంటి కీలక నిర్ణయం అసెంబ్లీలో చర్చించకపోవడం దీనికి మరింత బలం చేకూర్చుతున్నది. | విచారణను ప్రకటించినది. TGRPDCL గౌరవనీయమైన TGERC జారీ చేసే ఆదేశాలను అనుసరించును.<br>ఏపీ రీఫార్మ్స్ చట్టం అమలులో భాగంగా జరిగిన అన్‌బండ్లింగ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అధిక బాధ్యతాయుత నిర్వహణను మరియు వ్యయాలు, నష్టాలను తగ్గించుటకు కేంద్రీకృత దృష్టిని తీసుకురావడం.<br><br>అదేవిధంగా, ప్రస్తుతం వ్యవసాయ మరియు అనుబంధ వినియోగదారుల వర్గాలను వేరు చేయుటకు చేపట్టబడుతున్న సంస్కరణల ఉద్దేశ్యం కూడా కేంద్రీకృత విధానంతో నష్టాలు మరియు వ్యయాలను తగ్గించుటే. |
| 6. | ప్రజలకు అవగాహన కల్పించడం, విస్తృత చర్చ నిర్వహించడం కమిషన్ బాధ్యతగా మేము భావిస్తున్నాము. రాష్ట్రంలోని అన్ని వర్గాల విద్యుత్తు వినియోగదారులపై ప్రభావం చూపే ఈ నిర్ణయంపై బహిరంగ విచారణను కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయడం సమంజసం కాదు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రైతులు, ఉద్యోగులు, వినియోగదారులతో బహిరంగ విచారణలు నిర్వహించాలని కమిషన్ ను కోరుతున్నాము. | |
| 7. | హైదరాబాద్ మినహా 32 జిల్లాలు, సుమారు 584 మండలాలకు విస్తరించిన 29 లక్షలకు పైగా వ్యవసాయ వినియోగదారులకు సేవలు అందించేందుకు కేవలం 2,000 మంది సిబ్బందిని మాత్రమే కేటాయించారు. అందులో క్షేత్రస్థాయిలో పని చేసే లైన్మన్లు, ఆర్టిజన్లు | G.O.Ms.No.44,తేదీ : 17.12.2025 లో ప్రతిపాదించబడిన సిబ్బంది ప్రణాళిక వ్యవసాయ వినియోగదారుల విస్తీర్ణం, నెట్‌వర్క్ పొడవు మరియు భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని రూపొందించబడింది. ఇది మానవ వనరుల అవసరానికి |

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| | కలిపి వెయ్యి మంది మాత్రమే ఉన్నారు. 5.5 లక్షల ట్రాన్స్ ఫార్మర్లు, 2.6 లక్షల కిలోమీటర్ల ఎల్టీ లైన్లను ఇంత తక్కువ మంది సిబ్బందితో ఎలా నిర్వహిస్తారు? ప్రస్తుతం మండలానికి ఒక ఏఈ ఉంటే, ఇకపై నియోజకవర్గానికి ఒక ఏఈని మాత్రమే ప్రతిపాదించడం రైతులకు మరింత ఇబ్బందికరంగా మారుతుంది. అదేవిధంగా, సబ్స్టేషన్లు, 33 కేవీ, 11 కేవీ లైన్లు పాత డిస్కంల పరిధిలోనే ఉండి, రైతు డిస్కంకు వాటిపై నియంత్రణ లేకపోవడం వల్ల సమన్వయ లోపాలు ఏర్పడి ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంది. | సంబంధించిన ప్రాథమిక సూచన మాత్రమే. 1,000 O&M సిబ్బంది మరియు ఆర్టిసన్లు వాస్తవ ఫీల్డ్ అవసరాల ఆధారంగా కేటాయించబడును.<br><br>భవిష్యత్తులో అవసరాన్ని బట్టి మరింత మంది ఉద్యోగులు నియమించబడతారు. |
| 8. | ఇది రైతు డిస్కం అయితే ఇందులో ప్రభుత్వ సర్వీసులు, మిషన్ భగీరథ, నీటి ఎత్తిపోతల పథకాలు, మున్సిపల్ మంచినీటి సరఫరా పథకాలను ఎందుకు చేర్చారు? ముఖ్యంగా, ఈ ప్రతిపాదనపై రైతుల అభిప్రాయం ఎందుకు తీసుకోలేదు? ఇండియన్ ఎలక్ట్రిసిటీ యాక్ట్ సెక్షన్ 17(2)(ఎ) ప్రకారం రాష్ట్రంలోని సుమారు 30 లక్షల మంది రైతులను సంప్రదించాల్సిన అవసరం లేదా? | వ్యవసాయ వినియోగదారులతో పాటు HMWS&SB, LIS & CPWS/మిషన్ భగీరథ మరియు ప్రత్యేక DTRలు కలిగిన మున్సిపల్ నీటి కనెక్షన్లు వంటి అనుబంధ ప్రభుత్వ వినియోగదారుల వర్గాలను బదిలీ చేయుటకు ఈ ప్రతిపాదన రూపొందించబడినది. ఈ పునర్వ్యవస్థీకరణ వలన వ్యవసాయం మరియు తాగునీటి వంటి రంగాలకు విద్యుత్ సరఫరా చేయుటకు మరింత మెరుగైన ప్రభుత్వ మద్దతు లభిస్తుంది. |

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| 9. | ఆదాయం చూపెట్టకుండా, ముప్పై అయిదు వేల కోట్ల బకాయి (Lift Irrigation Rs.22,926Cr, HMWWSB Rs.7,084Cr, Mission Bhagiratha Rs.5,972Cr) వసూలు భాద్యత మూడో డిస్కం కు అప్పచెప్పి వసూలు చేయమని అలాట్ చేయడం సరికాదు. ప్రభుత్వం నుండి బడ్జెట్ వెసులుబాటు వల్ల చెల్లింపులు జరగడం లేదని, కరెంటు కట్ చేస్తే వసూలు అయ్యే బకాయిలు కావు ఇవి. మరి సిబ్బంది జీతభత్యాలను ఎలా చెల్లిస్తారు. ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎలా చెల్లిస్తారు? | ప్రభుత్వం నుండి సబ్సిడీ మొత్తాలు సమయానుకూలంగా అందించబడును. అదేవిధంగా, TGRPDCL సంస్థ వ్యవసాయ విద్యుత్ సరఫరాతో పాటు లిఫ్ట్ ఇరిగేషన్, HMWSSB, CPWS తదితర ఇతర వినియోగ వర్గాలకు కూడా విద్యుత్ సరఫరా అందించుచున్నది. వీటి ద్వారా సంస్థకు ఆదాయం సమకూరును. ప్రస్తుతం చెల్లిస్తున్న విధంగానే ఉద్యోగుల జీతాలు మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించబడును. |
| 10. | మొదట అధిక ధరల విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను కొత్త డిస్కంకు కేటాయించి, అనంతరం అభ్యంతరాలు రావడంతో జీవో నెం. 8 ద్వారా వాటిని తర్వాత పరిశీలిస్తామని ప్రభుత్వం పేర్కొంది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై స్పష్టత లేకుండా డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ ఎలా మంజూరు చేయాలనే ప్రశ్నకు సమాధానం అవసరం. | తెలంగాణ రాష్ట్రంలోని మూడు పంపిణీ సంస్థలు అయిన TGRPDCL, TGSPDCL మరియు TGNPDCL మధ్య PPAs కేటాయింపు 08.05.2026 తేదీ గల తాజా సవరణ G.O.Ms No. 8 ఆధారంగా నిర్వహించబడినది.<br>పై G.O. కు అనుగుణంగా, TGRPDCL కు అధిక మొత్తంలో పునరుత్పాదక శక్తి (Renewable Energy) వాటా కేటాయించబడినది. |

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| | | దీనివల్ల Renewable Consumption Obligations (RCO) ను నెరవేర్చుటకు సహకారం కలుగును. |
| 11. | కొత్త డిస్కంకు నిధులు ఎలా సమకూరుస్తారనే ప్రశ్నకు "తరువాత బిజినెస్ ప్లాన్ ఇస్తాం" అని ప్రభుత్వం చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఆర్థిక అంచనాలు, అప్పుల సర్దుబాట్లు, ప్రభుత్వ సబ్సిడీల వివరాలు లేకుండా లైసెన్స్ మంజూరు చేయడం సమంజసం కాదు. | ప్రభుత్వం నుండి సబ్సిడీ మొత్తాలు సమయానుకూలంగా అందించబడును. అదేవిధంగా, TGRPDCL సంస్థ వ్యవసాయ విద్యుత్ సరఫరాతో పాటు లిఫ్ట్ ఇరిగేషన్, HMWSSB, CPWS తదితర ఇతర వినియోగ వర్గాలకు కూడా విద్యుత్ సరఫరా అందించుచున్నది. వీటి ద్వారా సంస్థకు ఆదాయం సమకూరును. |
| 12. | ప్రస్తుతం ఉన్న డిస్కంలలో పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారుల ద్వారా వచ్చే ఆదాయం వల్ల వ్యవసాయ, గృహ వినియోగదారులకు క్రాస్ సబ్సిడీ లభిస్తోంది. కానీ రైతు డిస్కంలో అలాంటి ఆదాయ వనరులు లేకపోవడం వల్ల ప్రభుత్వంపై భారీ సబ్సిడీ భారం పడే అవకాశం ఉంది. ఈ అదనపు భారం భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? | TGRPDCL కు తక్కువ వ్యయంతో కూడిన పునరుత్పాదక శక్తి (Renewable Energy) ని అధిక వాటా కేటాయించుట వలన విద్యుత్ సరఫరా వ్యయం నియంత్రణలో ఉంటుంది. ప్రభుత్వం నుండి సబ్సిడీ మొత్తాలు సమయానుకూలంగా అందించబడును. |
| 13. | విద్యుత్ చట్టం సెక్షన్ 43 ప్రకారం డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ పొందిన ఏ సంస్థ అయినా తన పరిధిలో విద్యుత్ కనెక్షన్ కోరిన వినియోగదారునికి సేవలు అందించాల్సిన బాధ్యత ఉంటుంది. అటువంటప్పుడు పాత | విద్యుత్ చట్టం, 2003 ప్రకారం ప్రతి పంపిణీ లైసెన్సీపై సార్వత్రిక విద్యుత్ సరఫరా బాధ్యత (Universal Supply Obligation) విధించబడినది. దూర ప్రాంతాలు లేదా విద్యుత్ సరఫరా |

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| | డిస్కంలు వ్యవసాయ కనెక్షన్లను తిరస్కరించలేవు. అలాగే రైతు డిస్కం గృహ, వాణిజ్య లేదా పారిశ్రామిక కనెక్షన్లను తిరస్కరించడం కూడా చట్టవిరుద్ధమే అవుతుంది. ఈ అంశాన్ని కమిషన్ సీరియస్గా పరిగణించాలి. | సాధ్యతలేమి వంటి కారణాలను చూపుతూ ఏ వినియోగదారునికైనా విద్యుత్ సరఫరా నిరాకరించబడకూడదనే ఉద్దేశ్యంతో ఈ నిబంధన అమలులో ఉన్నది.<br><br>ప్రస్తుత పరిస్థితిలో, TGRPDCL ప్రత్యేకంగా అన్ని వ్యవసాయ వినియోగదారులు మరియు అనుబంధ వినియోగదారులకు విద్యుత్ సరఫరా అందించుటకు ఏర్పాటు చేయబడినది. వీరిలో కొందరు దూర ప్రాంతాలలో ఉండుటవలన సేవలందించుట క్లిష్టమైనదై ఉండవచ్చు. అటువంటి వారికి కూడా RPDCL సేవలందిస్తుంది.<br><br>TGRPDCL గౌరవనీయమైన కమిషన్ ప్రకటించిన లైసెన్సు నిబంధనలకు అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహించును. |
| 14. | రైతులకు ఎలాంటి సమాచారం లేదా నోటీసులు ఇవ్వకుండా, వారి ఆమోదం లేకుండానే కొత్త డిస్కంలోకి బదిలీ చేయడం చట్టపరంగా సమంజసమా అనే ప్రశ్న తలెత్తుతోంది. రైతుల అభిప్రాయం | విద్యుత్ చట్టం, 2003 లోని సెక్షన్ 131 నిబంధనల ప్రకారం, ఆస్తులు, ఆస్తులపై హక్కులు, హక్కులు మరియు బాధ్యతలను బదిలీ గ్రహీత సంస్థకు అప్పగించుటకు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ పథకాన్ని రూపొందించుటకు అధికారం కలదు. రైతు కేంద్రిత |

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| | సేకరించకుండా ఇంత తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం సమర్థనీయం కాదు. | చర్యల ద్వారా భద్రత, విద్యుత్ సరఫరా నాణ్యత మరియు ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు మెరుగుపడతాయని తెలియజేస్తున్నాము . |
| 15. | ఆర్థికంగా, సాంకేతికంగా ఆచరణ సాధ్యం కాని మూడో డిస్కంలోకి ఉద్యోగులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రమోషన్లు ఇవ్వడం ఉద్యోగులను ప్రలోభాలకు గురిచేయడం కాదా? ప్రస్తుతం ఉన్న డిస్కంలలో ఉద్యోగులకు సాధారణ ప్రమోషన్లు ఇవ్వకుండా, కొత్త డిస్కంలో ప్రత్యేక ప్రయోజనాలు కల్పించడం సమంజసం కాదు. | TGRPDCL లో పనిచేయుటకు ఎంపికైన ఉద్యోగులకు G.O. Ms. No. 44 లో ప్రోత్సాహక పదోన్నతులు ప్రకటించబడినవి.TGRPDCL లో చేరే ఉద్యోగులు ఉన్నత బాధ్యతలను స్వీకరించుటకు ప్రోత్సాహం కల్పించుటకు, G.O.లో పేర్కొన్న విధంగా పదోన్నతులు ప్రతిపాదించబడినవి. |
| 16. | దేశవ్యాప్తంగా డిస్కంలు సాధారణంగా భౌగోళిక ప్రాంతాల ఆధారంగా పనిచేస్తాయి. కానీ ఆదాయం లేని వ్యవసాయ కనెక్షన్లను మాత్రమే కేంద్రంగా చేసుకొని డిస్కం ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే తొలిసారి. ఇది ప్రభుత్వ ఉద్దేశాలపై మరిన్ని అనుమానాలు కలిగిస్తోంది. | ఏపీ రీఫార్మ్స్ చట్టం అమలులో భాగంగా జరిగిన అన్‌బండ్లింగ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అధిక బాధ్యతాయుత నిర్వహణను మరియు వ్యయాలు, నష్టాలను తగ్గించుటకు కేంద్రీకృత దృష్టిని తీసుకురావడం.<br><br>అదేవిధంగా, ప్రస్తుతం వ్యవసాయ మరియు అనుబంధ వినియోగదారుల వర్గాలను వేరు చేయుటకు చేపట్టబడుతున్న |

| క్ర. సం. | అభ్యంతరం తెలిపిన వ్యక్తి / సంస్థ పేరు | లైసెన్సుదారుడి సమాధానం |
|---|---|---|
| | | సంస్కరణల ఉద్దేశ్యం కూడా కేంద్రీకృత విధానంతో నష్టాలు మరియు వ్యయాలను తగ్గించుటే. |
| 17. | మొత్తంగా పరిశీలిస్తే, కొత్త డిస్కం దరఖాస్తులో ఆర్థిక, సాంకేతిక పరిపాలనా, చట్టపరమైన అనేక లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో డిస్కంలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే ప్రయత్నంగా దీనిని మేము భావిస్తున్నాము. విద్యుత్ రంగంలో భాగస్వామ్య పక్షాలైన రైతులు, ఉద్యోగులు, ప్రజలకు ప్రయోజనం చేకూర్చని ఈ ప్రతిపాదనను బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. కావున గౌరవ కమిషన్ వారు మూడో డిస్కంకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ దరఖాస్తును నిర్వంద్వంగా తిరస్కరించవలసిందిగా వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాము. | TGRPDCL, G.O.Ms.No.44 మరియు G.O.Ms.No.8 ప్రకారం అవసరమైన ప్రక్రియను ప్రారంభించి, గౌరవనీయమైన ERC సమక్షంలో లైసెన్సు కొరకు పిటిషన్ దాఖలు చేసినది.<br>పైన పేర్కొన్న జి.ఓ. ల ఆధారముగా , TGRPDCL అన్ని విధివిధానాలను సముచితంగా అనుసరించినది.<br>అందువలన, గౌరవనీయమైన TGERC ఈ పిటిషన్‌ను పరిశీలించి లైసెన్సును మంజూరు చేయవలెనని వినమ్రంగా ప్రార్థించుచున్నాము. |

**Chief Engineer,**
**IPC&RAC, TGRPDCL.**